## అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది



బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శిస్తున్న దృశ్యం

**గుత్తి, మే 5 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని కౌన్సిలర్ అశ్వరాముడు సోదరుడు విజయ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుడు తండ్రి చిన్న మారన్న కుటుంబీకులను ఓదార్చారు. వైకాపా పార్టీ మీకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా, గోవర్ధన్ రెడ్డి, నాయకులు గురు ప్రసాద్ యాదవ్, రంగస్వామి, ఫయాజ్, అన్సర్, రమేష్ రెడ్డి, నువ్వు నాయక్, హరిబాబు, రౌఫ్ దస్తగిరి, కిరణ్, కౌన్సిలర్లు వరదరాజులు, శివ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**గుత్తి, మే 5 ప్రభాతవార్త**



తాహసిల్దార్‌కి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఆర్టిసి ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎన్ఎంయు అధ్యక్షుడు వెంకటరమణ డిమాండ్ చేస్తూ కార్మికులతో కలిసి తాహసిల్దార్ ఓబులేసు కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రమోషన్ ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల భద్రత సర్కులర్ 1/2019 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

### ఇరువురికి తీవ్ర గాయాలు

**బత్తలపల్లి, మే 5 ప్రభాతవార్త**



ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడు



ప్రమాదంలో గాయపడిన దింపన

మండలంలోని యర్రాయివల్లి గ్రామ సమీపాన ఉన్న నేషనల్ హైవే పై ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చీయ్యేడు గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి, పూలకుంటకు చెందిన కృష్ణారెడ్డిలు ద్విచక్ర వాహనంలో బత్తలపల్లి నుండి యర్రాయిపల్లి మీదుగా పూలకుంట గ్రామానికిపోయేందుకు మలుపుతిరుగుతున్నారు. అదే సమయంలో బెంగళూరుకుచెందిన కుటుంబసభ్యులు మంత్రాలయం దర్శనం అనంతరం కదిరి లక్ష్మీనరసింహస్వామికి కారులోవెళుతున్నారు. కారు యర్రాయిపల్లి గ్రామ మలుపు వద్దకు రాగానే రోడ్డు క్రాస్ చేస్తున్న బైక్ ను ఢీకొనింది. ఈ ప్రమాదంలో చియ్యేడు గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి, పూలకుంటకు చెందిన కృష్ణారెడ్డిలతో పాటు కారులోని చిన్నారి దింపనకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని పోలీసు వాహనంలో ఆర్డిటి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీల సొమ్ము దోచుకొంటున్న కూటమి ప్రభుత్వం

### రాష్ట్రవాల్మీకి సంఘం అధ్యక్షుడు పొగాకు రామచంద్ర.

**పెనుకొండ మే 5 ప్రభాతవార్త**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు పొగాకు రామచంద్ర

బీసీల పేరుతో సొమ్మును దోచుకునేందుకు, రాష్ట్ర కూటమి ప్రభుత్వం బీసీల పేరున స్కీములను పెడుతూ ఉందని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు పొగాకు రామచంద్ర అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన నివాసంలో, వాల్మీకి సాధికారత సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం లక్ష మందికి కుట్టు మిషన్లను శిక్షణఇచ్చి మిషన్లను పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు శిక్షణ ఇచ్చే సమయంలో, స్టైఫండ్ క్రింద ఒక్కో మహిళకు మూడు వేల రూపాయలు గాను. ఒక్కొక్క కుట్టు మిషన్‌ధర 4300 రూపాయలనుకుంటే. ఒక్కొక్క మహిళకు చెల్లించేది మొత్తం 7300 మాత్రమే, ఒక్కొక్క లబ్ధిదారునికి ప్రభుత్వం కేటాయించింది 23000 వేల రూపాయలు. అంటే ఒక్కొక్క లబ్ధిదారుని మీద 16,700 ప్రభుత్వ పెద్దలు దోచుకొనేందుకు సిద్ధం అయ్యారు. 7300 రూపాయలతో దాదాపుగా 73 కోట్ల రూపాయలు అవుతుందని 230 కోట్ల రూపాయలను ప్రభుత్వం కుట్టు మిషన్లకు బడ్జెట్ కేటాయిస్తే మిగిలిన 167 కోట్ల రూపాయలు దేనికి ఖర్చుచేస్తారని ప్రజలకు చెప్పాల్సి నఅవసరం ఉందన్నారు. వారంలో ఆరురోజులుపనిదినాలు అయితే, ఉదయం4గంటలు, మధ్యాహ్నం నాలుగుగంటలుపాటు శిక్షణఇవ్వాలి. కేవలం ఉదయం పూట మాత్రమే రెండు, మూడు గంటలసేపు తూతూ మంత్రంగా శిక్షణ ఇచ్చి, మధ్యాహ్నం మరో బ్యాచ్‌కు శిక్షణ ఇచ్చే పనులను కాంట్రాక్టర్లు చేస్తున్నారు. సంబంధిత మంత్రి కనుసన్నల్లోనే కుట్టు మిషన్ల వ్యవహారం నడుస్తుందని, బీసీలపేరుతో దోచు కొనేందుకు మంత్రులు ప్రభుత్వ పెద్దలు సిద్ధమయ్యారని అన్నారు. పథకాలపేరుతో ప్రజాధనాన్ని దోచుకోనేందుకు సిద్ధమైన ప్రభుత్వా లపై, వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో పోరాటాలు చేస్తామని. ప్రభుత్వాలుచేస్తున్న దోపిడీలనుఎండ గడతామని, వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి బొగ్గు కృష్ణా, ఆనంద, గుట్టూరు పిట్టబాబు, బోయ ఆనంద్, మజ్జిగ నాగరాజు, పరంధామ పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు శిక్షణ..

**గుంతకల్లు, మే 5, ప్రభాతవార్త**




హజ్ యాత్రికులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

పట్టణ అంజుమన్ ఎ ఇస్లామియా ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి హజ్ యాత్ర ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం యాత్రకు వెళుతున్న సుమారు 24 మంది యాత్రికులకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ జాఫర్, గౌరవ అధ్యక్షులు హాజీ రెహ్మాన్, సభ్యులు వలి భాషా, అప్రోజ్, అష్రాఫ్, ఆర్డిజి భాష, హాజీ నూర్ భాషా, పూల రసూల్ తదితరులు పాల్గొన్నారు. తెలిపారఘనంగా సన్మానించారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి...!

**ధర్మవరం రూరల్ మే 5 ప్రభాతవార్త**




తసిల్దార్ కి వినతిపత్రం అందిస్తున్న ఏపిటిఎఫ్ నాయకులు

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపిటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు ముత్యాలప్ప, రవీందర్ రెడ్డి, బలరాంలు మాట్లాడుతూ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలు అయిన పిఆర్సి కమిటీని వెంటనే వేయాలని, 30 శాతం ఐర్ ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఎలను మంజూరు చేయాలని, ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తుంటే ఆ జీవోను రద్దు చేయకుండా గతంలో ఆరురకాల ఉన్న పాఠశాలను ఇప్పుడు మరీ 9 రకాల పాఠశాలలుగా మారుస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదని నిరసన వ్యక్తం చేశారు అనంతరం .వివిధ డిమాండ్లతో కూడిన మెమొరాండమును స్థానిక తహసిల్దార్ కు సమర్పించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ పరిధిలోని వివిధ మండల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వెన్నెముక సమస్యతో బాధపడుతున్న విద్యార్థిని ఆర్థిక సాయం అందజేసిన టిడిపి నాయకులు

**బత్తలపల్లి, మే 5 ప్రభాతవార్త**



విద్యార్థిని రమ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నేతలు

అనారోగ్యంతో బాధపడుతున్న పేద విద్యార్థిని దీన స్థితిని గుర్తించిన టిడిపి నేతలు తమవంతుగా ఆర్థిక చేయూతనందించి తమ ఉదారతను చాటుకున్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని మారుతీ నగర్‌కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని రమ్య గత కొంతకాలంగా వెన్నెముక సమస్యతో బాధపడుతోంది. పేద కుటుంబానికి చెందిన రమ్య వైద్య ఖర్చులకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న బత్తలపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి సతీష్, జొన్నలగడ్డ రంగనాయుడు విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని రమ్య ఆరోగ్యం మెరుగుపడటానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ, 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమ్య త్వరగా కోలుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థినికి తమ వంతు సహాయం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సహాయం అందుకున్న రమ్య, ఆమె కుటుంబ సభ్యులు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

**అమరాపురం మే 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పేలుబండ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త హనుమంతురాయుడు ప్రమాదవశాత్తు తలకు బలమైన గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. పేలుబండ గ్రామానికి సోమవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వెళ్లి హనుమంతురాయుడు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యంచెప్పినారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శివరం పంచాయతీ టీడీపీ కన్వీనర్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఈరన్న చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు ఈరమల్లప్ప, సీతారామప్ప, శ్రీనివాస్, తిప్పేస్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరానికి అనూహ్య స్పందన

### - 130 మంది కంటి శస్త్ర చికిత్సకు ఎంపిక

**అగళి, మే 5 ప్రభాతవార్త**



బస్సులో శస్త్ర చికిత్సకు ఎంపికైన వారిని పంపుతున్న దృశ్యం

స్థానిక ఉన్నత పాఠశాలలో ఆర్డిటి ఆడిటోరియంలో ఉచిత కంటి వైద్య శిభిరం పరీక్షలు జరిగాయి. జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో ఎ మ్మెల్యే ఎంఎస్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిభిరానికి మంచి స్పందన వచ్చింది. దాదాపు 210 మంది కంటిపరీక్షలు చేయించుకోగా అందులో 130మందికి కంటి శస్త్రచికిత్స చేయించుకోవడానికి ఎంపికచేశారు. వీరిని బెంగళూరు శంకర్‌కంటి ఆసుపత్రికి బస్సులోతీసుకెళ్తారు చికిత్సఅనంతరం తిరిగిబస్సులోనే అగళికి తీసుకొస్తారు. వైద్య శిభిరానికి హాజరై ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలను సైతం పంపిణీ చేయనున్నట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు.

## పొలంలో మట్టి నమూనాల సేకరణ పై రైతులకు అవగాహన

**కొత్తచెరువు మే 5 ప్రభాత వార్త**

మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో వి భాస్కర్ రెడ్డి పొలంలో సోమవారం భూసార పరిరక్షణ పథకంలో భాగంగా వ్యవసాయ పొలంలో మట్టి నమూనా సేకరణ ల గురించి రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు రైతు పొలంలో ఐదు చోట్ల మట్టి నమూనాలు ఆఫ్ కిలో వచ్చేంతవరకు మట్టి నమూనాలు సేకరించాలి ఈ విధంగా సేకరించిన మట్టి నమూనాలను భద్రపరిచి భూసార పరీక్ష కేంద్రాలకి రైతులు పంపవలెను భూసార పరీక్షలు అనంతరం వాటికి అనుకూలంగా ఎరువులు వాడాలని వ్యవసాయ అధికారుల రైతులకు సూచించారు ఎరువులకు వాడే ఖర్చు ఆదాయతుందని అధికారులు రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నటరాజ్ డిఆర్‌సి ఏడిఏ జె సనావుల్లా, ఏడిఏ స్వయం ప్రభు సర్పంచ్ రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.



మట్టి నమూనాల సేకరణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

## ఏపీఎస్ఆర్టీసీ/ఏపీపీటీడీ సంస్థలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి

### -డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎన్ఎంయూఏ



డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

**ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త**

ఏపీఎస్ఆర్టీసీ/ఏపీపీటీడీ సంస్థలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉరవకొండ డిపో కార్యదర్శి ఎం.నారాయణస్వామి, ఉపాధ్యక్షులు సి.ఓబులేసు కోరారు. అసోసియేషన్ సెంట్రల్ కమిటీ నిర్ణయం మేరకు సోమవారం వారు మండల తహశీల్దార్ కార్యాలయంలో వివిధ సమస్యలతో కూడి వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ వర ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను దాదాపు 6 నెలలకు పైబడి అధికారుల దృష్టికి తీసుకొస్తున్నప్పటికీ కనీసం పరిష్కారానికి చొరవ చూపించకపోగా ఇంకా కక్ష సాధింపు చర్యలు చేయడంవల్ల పనిచేస్తున్న సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారన్నారు. సంస్థ వీసీ, ఎండీ ఉద్యోగులకు పనిష్మెంట్స్ విషయంలో ఇచ్చిన 01/2019 సర్క్యులర్‌ను డిపో అమలు జరిపించాలన్నారు. డిపోలో వివిధ రూట్లలో తిరుగుతున్న బస్సులకు రన్నింగ్ సమయం ఇప్పించుటకు చట్టప్రకారం పనిగంటలు అమలు చేయాలన్నారు. చనిపోయిన సిబ్బంది కుటుంబానికి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కల్పించడానికి, ప్రభుత్వ పరంగా పెండింగ్‌లోవున్న సెటిల్‌మెంట్స్ వెంటనే చేయించాలన్నారు. గత కొంత కాలం నుండి డిపోలో సర్వీసు తక్కువ పేరిట తొలగించిన బస్సులు తిరిగి ఏర్పాటు చేయించాలని, సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది దీర్ఘకాలికంగా ఇవిధ కారణాలతో మెడికల్‌గా అన్‌ఫిట్ అయి ప్రత్యామ్నాయ ఉపాధిగాని, ఫ్యామిలీకుగాని ఉపాధి లేకపోవటంవల్ల పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా ఆ సమస్యలను పరిష్కరించాలని, కనీస చదువుగాని, అనారోగ్యంతో ఉన్న డ్రైవర్లను బలవంతంగా టిమ్‌లకు పంపించటంవల్ల కలుగుచున్న ఇబ్బందులవల్ల వాటిని నిలిపివేయాలని, సంస్థలో వివిధ కేటగిరిలలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లోవున్న ఖాళీలు భర్తీతోపాటు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లోవున్న పదోన్నతులు వెంటనే అమలు చేయాలన్నారు. గత 4 సంవత్సరముల నుండి పెండింగ్‌లోవున్న సరండర్ లీవుల డబ్బులు ఇప్పించాలని, సంస్థలో దాదాపు 20 సంవత్సరాల పైబడి దాదాపు 25 సంవత్సరాలు పూర్తి చేసిన సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులం అయినందువల్ల మాకు ఓల్డ్ పెన్షన్ డేట్ ఆఫ్ అప్లికేషన్‌ను నిర్ధారించి కేంద్ర ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం ఏపీపీటీడీ సిబ్బందికి అమలు చేయాలని కోరారు.

## స్మశాన వాటిక కేటాయించాలని ఏవోకు వినతి

**గుంతకల్లు, మే 5 ప్రభాతవార్త**



ఏవో నాగభూషణకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

పట్టణ శివారు లోని ధోనిముక్కల కాలనీ వాసులకు స్మశాన వాటిక కేటాయించాలని కోరుతూ సోమవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలోఆర్డీవో కార్యాలయ( ఏవో) అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నాగభూషణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్ మాట్లాడుతూ ఎవరైనా మృతి చెందితే ఎక్కడ ఖననం చేయాలో తెలియక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దిక్కు తోచని పరిస్థితుల్లో సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాత గుంతకల్లు లోని హిందూ స్మశాన వాటికకు వెళుతున్నారని, కానీ అక్కడ కూడా స్థలం లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా తయారయ్యిందన్నారు. అధికారులు స్పందించి కాలనీలోని అన్ని మతాల వారికి స్మశాన వాటికల కోసం స్థలాలు కేటాయించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రం సూర్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు జేసీ వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీరాములు, నాయకులు సతీష్ చౌదరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశం భారత దేశం

**రాయదుర్గం, మే 05 ప్రభాతవార్త:**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశం బారత దేశమని, అత్యంత శక్తివంతమైన మతం హిందూమతమని, అత్యంత పురాతనమైన ధర్మం సనాతన ధర్మమని మాజీ సైనిక ఉద్యోగులు మరియు విశ్వహిందూ పరిషత్, సనాతన హిందూ సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో వినాయక కూడలి నుండి బస్టాండ్ మీదుగా లక్ష్మిబజార్, కాలేజీ ఆవరణం వరకు పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కానీ ఐక్యత ప్రదర్శించడంలో మనం చాలా వెనుకబడి ఉన్నామని, ప్రతిసారి మన పౌరులపైన, సైనికులపైన దాడి చేసి ప్రాణ నష్టం చేసి మనల్ని మానసికంగా, ఆర్థికంగా దెబ్బకొడుతున్న శత్రు దేశంపై మన దేశం త్రివిధ దళాలతో తీసుకొనే ఏ చర్యకైనా, ఏ నిర్ణయాని కైనీ మేము తోడు ఉంటామని చాలి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగులు అంజన్‌కుమార్, ఏవీఎస్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి మాదొగొందే మల్లికార్జున, సనాతన హిందూ సేవా సమితి అధ్యక్షులు ఎం.నాగరాజు, క్యాదర్శి ఎస్.నాగరాజు, సీనియర్ జర్నలిస్టు మద్దిలేటి ప్రబాకర్, పట్టణ ప్రముఖులు టాంకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు, పసుపులేటి వెంకటేశులు, జయంతి సురేష్, సోమ నీలకంఠ, అమ్మన్న, అంబాజీరావు, కొత్తపల్లి సిద్దప్ప, మాంత శ్రీనివాసులు, అర్జున్ సింగ్, ఆటో యూనియన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను సన్మానించిన టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, మే 5 ప్రభాతవార్త**



రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎన్నికైన బుల్లెట్ రఫీని సన్మానిస్తున్న టిడిపి నాయకులు.

రాప్తాడు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమితులైన రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్. యువ నాయకుడు బుల్లెట్ రఫీని. ఈ రోజు. సిండికేట్ నగర్, ఆర్ ఎన్ ఆర్ కాలనీకి చెందిన తెలుగుదేశం సీనియర్ కార్యకర్తలు. మాజీ జన్మభూమి కమిటీ నెంబర్ ఖాసీంబాబు. చల్లా రామానయుడు. మలిగెలి నరేష్. మలిగెలి సురేష్. పొట్టి బాష లు సోమవారం ఆయన నివాసంలో కలిసి ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుల్లెట్ రఫీ గత పది సంవత్సరాల నుంచి పార్టీకి చేసిన సేవలను పార్టీ అధినేత, మరియు రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత, యువ నాయకులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థులు గుర్తించి రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా బుల్లెట్ రఫీ నియమించడం ఎంతో సంతోషదగ్గ విషయం అన్నారు. బుల్లెట్ రఫీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆ దేవున్ని కోరుచున్నామన్నారు.

## లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి

### -రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆహ్వానించిన ఆలయ ఈవో

**ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న ఆలయ ఈవో, అర్చకులు, సిబ్బంది

ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని రాష్ట్రఆర్థిక మంత్రి పయ్యావులకేశవ్‌ను ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆహ్వానించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోనిమంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి పయ్యావుల కేశవ్‌నుఆలయఅర్చకులు ఏ.ఎన్.ద్వారకనాధాచార్యులు, మయూరం బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ బి.మారుతితోపాటు కలిసి షాలువాకప్పి పూలమాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాలు, బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఈవో అందజేశారు. బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగనున్నాయని 15న గరుడ వాహనోత్సవం, కళ్యాణోత్సవం, 17న బ్రహ్మరథోత్సవం జరుగుతుందని మంత్రికు ఆయన వివరించారు.

## సూర్య ప్రభ, చంద్రప్రభ వాహనాలలో ఊరేగిన చెన్నకేశవుడు

**ధర్మవరం రూరల్ మే 5 ప్రభాతవార్త**



సూర్యప్రభ చంద్రప్రభ వాహనంపై ఆశీనులైన చెన్నకేశవుడు

సూర్య ప్రభ చంద్ర ప్రభ వాహనంపై లక్ష్మీచెన్నకేశవ ఊరేగింపుఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది రెండవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహనమునకు అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్‌లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ గావించారు. ఈ సూర్యప్రభ వాహనానికి ఉభయ దాతలుగా బుద్ధికి నారాయణప్ప, బండ్లపల్లి వెంకట జయ ప్రకాష్, అంబటి సతీష్, కట్టభాగ్యమ్మ అండ్ సన్స్, అన్నం లక్ష్మీనారాయణ, పని కుమార్ కుటుంబ సభ్యులు, నాగ సుబ్బమ్మ అండ్ సన్స్, కోటం కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు, సుందరేషన్ కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం చంద్రప్రభకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉభయ దాతలుగా ఆర్.వెంకటేశ్వర ప్రసాద్, గుద్దిటి నారాయణప్ప, సౌందర్యలహరి, సరసా దత్తమూర్తి వ్యవహరించారు. అనంతరం వీరి పేరిటన ప్రత్యేక పూజలు చేసి, వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ఉదయం 10 నుండి సాయంత్రం 4 వరకు ఎండలో తిరగొద్దు

### -వడదెబ్బపై మోపిడి ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త**




ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న రాకెట్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

ఎండ తీవ్రత పెరిగిపోతోందని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగొద్దని రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ జి.శేఖర్ సూచించారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో సోమవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడికైనా వెళ్లేటప్పుడు వెంట తప్పనిసరిగా నీరు తీసుకెళ్లాలని, నల్లటి దుస్తులు ధరించరాదని, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలని, కాలికి చెప్పులు, తలకు టోపి లేదా తలపాగా ధరించాలన్నారు. ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తలతిరగడం నీరసం జ్వరం నాలుక ఎండిపోవడం స్పృహకోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చెట్టు నీడకు తరలించి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వేసవి కాలంలో గృహంలో లభించే ద్రవ పదార్థాలు బాగా తీసుకోవాలని, పుచ్చకాయ, కొబ్బరి బోండం లాంటి అధిక నీరుగల వాటిని తీసుకోవాలని సూచించాలన్నారు. అనంతరం వడదెబ్బపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులుగా సాకే పురుషోత్తం

**ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త**



సాకే పురుషోత్తం

వైఎస్సార్ విద్యార్థి విభాగం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన సాకే పురుషోత్తం నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించింది. ఈ సందర్భంగా సాకే పురుషోత్తం మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకుగాను పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

09ATP27_09ATP27.qxd 05-05-2025 PM 10:58 Page 1



## ప్రజా సమస్యలు పరిష్కరించండి



ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పిస్తున్న ఎంవీ పాపన్న

**కొత్తచెరువు మే 5 ప్రభాతవార్త**

పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం మానవ హక్కుల పరిరక్షణ సమస్త అధ్యక్షుడు ఎన్ వి పాపన్న తాసిల్దార్ నీలకంఠారెడ్డి కి వినతి పత్రం ద్వారా సమర్పించారు కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న ధర్మవరం రోడ్డు, పుట్టపర్తి రోడ్డు నాగులకనుమ దగ్గర ఉన్న స్మశానం , సంగమేశ్వర ఆలయం సమీపంలో, అక్కమ్మ కొండసమీపంలో, జామియామసీద్ సమీపంలో ఉన్న స్మశానాలలో కొన్ని స్మశానాలలో జనుము పెరగడం ముళ్ల పొదలు పెరగడం వల్ల దహన సంస్కారాలు చేయడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దహనసంస్కారాలు అనంతరం స్నానాలు చేయడానికి స్త్రీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్త్రీల కోసం ప్రత్యేక నీటి తొట్టెలు, గదులు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రధానంగా జామియా మసీదు అంగన్వాడి సెంటర్మధ్య ఉన్నరోడ్డు నుంచి రైతులు రైతు కూలీలు ప్రజలు అనేకమంది ఆ రహదారి నుంచి వెళుతున్నారు నిత్యము రహ దారి డ్రైనేజీ తో చిన్నపాటి చెరువు తలపిస్తుంది డ్రైనేజ్కి సిమెంట్ పైపులు వేయాలని తాసిల్దార్ కోరారు అలాగే చెత్తకుండీలు ఏర్పాటుచేయాలని కోరారు అందుకు తాసిల్దార్ స్పందించి స్మశాన వాటికకు ఇప్పటికే స్మశాన వాటిక స్థలంకోసం సర్వేలు చేయించడం జరిగింది త్వరలోనే శాశ్వత స్మశానవాటిక ఏర్పాటు చేస్తామన్నారు

## పేదల అభ్యున్నతిని అడ్డుకోకుండా ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలి

**-రెవెన్యూ అధికారులకు విన్నవించిన దళిత, ప్రజా సంఘాలు**

**ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త**



వినతిపత్రం అందిస్తున్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

కేంద్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతిని అడ్డుకోకుండా ఆర్డీటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరు ద్ధరించాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు గుడిసి రవీంద్ర, సునీల్, అఖిల్ తదితరులు కోరారు. ఈ మేరకు సోమవారం వజ్రకరూ రు మండల తాహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆర్డీటీసంస్థ ఒక్క అనంతపురం జిల్లాలోనే కాకుండా కర్నూల్, కడప జిల్లాల్లో పేదలకు ఉచిత ఇల్లు, విద్య, వైద్యం అందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తోందన్నారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సీఆర్ఏను పునరుద్దరించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు.

## మాదిగ ఎమ్మెల్యేల అభినందన సభలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, మే 5 ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని మాసినేని గ్రాండ్ హోటల్‌లో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బండారు శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మాదిగ ఎమ్మెల్యేల ఆత్మీయ అభినందన సభకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కొడుమూరు ఎమ్మెల్యే బొగ్గులు దస్తగిరి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు.

## గుమ్మేపల్లి గ్రామ పంచాయితీలోని సమస్యలను పరస్కరించండి

**- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి**

**శింగనమల, మే 5 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందిస్తున్న డేగల కృష్ణమూర్తి

గుమ్మేపల్లి గ్రామ పంచాయితీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జాయింట్ కలెక్టర్ శివనారాయణ్‌శర్మకు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, గుమ్మేపల్లి పంచాయితీ సర్పంచు డేగల లలితమ్మ సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని షిర్డి సాయి కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుమ్మేపల్లి గ్రామం నుంచి ఏకుల నాగేపల్లికి 3 కిలోమీటర్ల రోడ్డు ఏర్పాటు చేయాలని గుమ్మేపల్లి నుంచి పాపినేపాళ్యం గ్రామం వదరకు దెబ్బతిన్న రోడ్డును మరమ్మత్తు చేయాలని, ఏకుల నాగేపల్లి నుంచి ఇల్లూరు గ్రామం వరకు ఆగిపోయిన రోడ్డును తిరిగి వేయాలని, గుమ్మేపల్లి గ్రామ పంచాయితీకి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని అంగన్‌వాడీ భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోవడం జరిగిందని, కావున వాటిని పున:నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించాలని ఈ సమస్యలపై ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి న్యాయం చేయాలన్నారు.

## జూదరులు అరెస్టు

**అగళి, మే 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మధూడి గ్రామపొలిమేరలో పేకాటజూదం ఆడుతున్న ఐదు మందిని ఎస్ఐ వీరేష్, ఏఎస్ఐలు శ్రీరాములు, బషీర్, సిబ్బంది అరెస్టుచేసి వారినుంచి 1600 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. సాయంత్రం 4 గంటల సమయంలో జూదరులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో పేకాట, ఇసుక అక్రమ రవాణా, అక్రమంగా కర్ణాటక మద్యం అమ్మకాలు, ఆన్లైన్ బెట్టింగ్, మట్కా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## పాలవాయి చర్చిలో సంఘ కాపరుల సదస్సు



సంఘ కాపరుల సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మే 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాలవాయి గ్రామంలో షాలేము ప్రార్థన మందిరంలో సంఘ కాపరుల సదస్సు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్య ప్రసంగీకులుగా హైదరాబాద్కు చెందిన దైవజనులు జాన్ పాల్గొని ప్రసంగిస్తూ పాపులను రక్షించేందుకు యేసు ప్రభువు సిలువపై శిక్షించబడి మరణం నుండి తిరిగి లేచారని, నిన్ను వలె నీ పక్క వాడిని ప్రేమించుమన్నా ప్రబోధముతో ప్రేమ తత్వాన్ని చాటి చెప్పారని అన్నారు. ఏసుప్రభు విశ్వాసులు అందరూ వాక్యానుసారంగా జీవించాలని ఉద్బోధించారు. సంఘ కాపరులు బైబిల్ గ్రంథములోని దేవుని వాక్యాన్ని ప్రచారం చేసి మనుషుల్లో మానవత్వం విలువలు ప్రేమ తత్వాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ రమేష్ తాలూకా పాస్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్లా కిషోర్ చౌదరి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాన్సన్ సంఘ కాపరి జాన్ పాల్, పాస్టర్లు జైపాల్,ప్రభుదాసు, డేవిడ్, పాల్ తిమోతి, ప్రకాష్ అహరో పాల్గొన్నారు.

## కుడితినిలో భూ బాధితుల రాస్తారోకో

**- 18లోగా డిమాండ్లు పరిష్కరించకపోతే పోరాటం తీవ్రం చేస్తామని రైతు నాయకుల హెచ్చరిక**

**బళ్లారి, మే05, ప్రభాతవార్త;**



కుడితిని భూపోరాట బాధితుల రాస్తారోకోలో ప్రసంగిస్తున్న రైతు సంఘం నాయకులు

జిల్లాలోని కుడితిని వద్ద భూ బాధితుల డిమాండ్లను ఈనెల 18వ తేదీ లోగా పరిష్కరించని పక్షంలో హొస్పేటలో ఈనెల 20వ తేదీన జరిగే రాష్ట్ర ప్రభుత్వపు రెండవ వార్షిక సాధనా సమావేశానికి ముట్టడి చేసేందుకు 19న కుడితిని నుంచి హొస్పేట వరకు బృహత్ పాదయాత్ర రైతులచే చేపట్టడం జరుగుతుందని భూ బాధితుల పోరాట సమితికి చెందిన నాయకులు తెలిపారు. బళ్లారి-హొస్పేట జాతీయ రహదారిలో కుడితిని వద్ద ఆదివారంనాడు రాస్తారోకో జరిపి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనకారుల్ని ఉద్దేశించి మాట్లాడిన నాయకులు వివిధ కంపెనీలకు తమ భూములిచ్చిన రైతులకు ఎటువంటి న్యాయం, పరిహారం ఇవ్వలేదని, పరిశ్రమలు స్థాపన జరగకపోగా భూముల్ని కూడా రైతులకు తిరిగి వాపసు ఇవ్వలేదని, ప్రభుత్వపు ఈ అలక్ష్యధోరణిని ఖండిస్తూ తాము అంచలంచెలుగా పోరాటం చేపడుతున్నట్లు, ఈనెల 18వ తేదీలోగా తమ డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షంలో 20న జరిగే హొస్పేట సమావేశంలో సీఎంను ముట్టడి చేస్తామన్నారు. కర్ణాటక ప్రాంత రైతుసంఘం భూబాధితుల పోరాట సమితి సీఐటీయూ, కన్నడపర సంఘసంస్థల సమాఖ్య నాయకుల నేతృత్వంలో వందలాది మంది రైతులు రాస్తారోకోలో పాల్గొన్నారు. సుమారు గంటసేపు రాస్తారోకో చేపట్టడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భూమిరెడ్డి నాగలింగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బొమ్మన శ్రీరామిరెడ్డి

**శింగనమల, మే 5 ప్రభాతవార్త**



నాగలింగారెడ్డి కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

మండల కేంద్రంలో ఆదివారం ఆకస్మికంగా మృతి చెందిన భూమిరెడ్డి నాగలింగారెడ్డి విషయం తెలుసుకుని వైఎస్ఆర్‌సివి మండల నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి సోమవారం నాగలింగారెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. ఆయన వెంట వైఎస్ఆర్‌సిపి నాయకులు దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, చిన్న జలాలపురం ఆదిరెడ్డి, మహ్మద్ రఫి, ఆటో భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## దాసరి వెంకటరమణను పరామర్శించిన బొమ్మన శ్రీరామిరెడ్డి

**శింగనమల, మే 5 ప్రభాతవార్త**



దాసరి వెంకట రమణ ఆరోగ్య విషయం తెలుసుకుంటున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సివి నాయకులు దాసరి వెంకటరమణ అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సివి మండల నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మదిరేపల్లి రవీంద్రారెడ్డి, శివపురం తిరుపతయ్య, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులకు భూ పంపిణీ చేయాలి

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు**

**అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త**



డిఆర్ఓకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలోని శిరిడి సాయి బాబా కళ్యాణ మండపంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమములో, డి.ఆర్.ఓకి వినత పత్రం ఇవ్వడం జరిగింది, దేశంలోని అనంతపురం ఉమ్మడి జిల్లా అత్యంత కరువు జిల్లా ఈ జిల్లాలో దళితుల జనాభా ఎక్కువగా ఉన్నదని ఉపాధి అవకాశాలు లేక జీవనోపాధికై ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి కేటాయించి దళితుల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోలూరు బండారు కొల్లాయప్ప, అధ్యక్షులు లింగమయ్య రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**అగళి, మే 5 ప్రభాతవార్త**



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అదే విధంగా జడ్పిటిసి జన్మదిన వేడుకలను అగళి ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఉచిత కంటి వైద్య శిభిరం ప్రారంభిస్తున్న సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలతో పాటు, జడ్పిటిసి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్‌ను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతోపాటు జడ్పిటిసి ఉమేష్‌తో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కొమరేపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మడకశిర నియోజకవర్గ ఆశాజ్యోతి, మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంఎస్.రాజు జన్మదిన వేడుకలను పల్లెపల్లెల్లోనూ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్‌బిఐ మంజునాథ్, ప్రధాన కార్యదర్శి జయప్ప, సునీల్ రంగారెడ్డి, మల్లిక, హనుమప్ప, రాజన్న, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల సేకరణతోపాటు కులగణనకు కేంద్రం నిర్ణయం

**- అన్నివర్గాల ప్రజల మెప్పు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం....**

**- జిల్లా బీజేపీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌నాయుడు**

**బళ్లారి, మే05, ప్రభాతవార్త;**



బీజేపీ కార్యాలయంలో పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌నాయుడులు

2026లో కేంద్ర ప్రభుత్వం అధీకృతంగా జనగణనతో పాటు కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం స్వాగతార్హమని ప్రధాని నరేంద్ర మోదీ గారి ప్రామాణిక, సామాజిక భద్రత నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకోవడం అన్నివర్గాల ప్రజల ప్రశంసకు కారణమయ్యిందని బీజేపీ జిల్లాధ్యక్షుడు అనిల్‌కుమార్‌నాయుడు తెలిపారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో సోమవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన దేశంలో 1931 అనంతరం కులగణన జరగలేదు, జనాభాలెక్కింపు మాత్రం జరిగింది. ప్రస్తుతం సామాజికఆవశ్యకత నిజనాజాంశాలను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది, వరుసగా 50 సంవత్సరాలకు మించి కేంద్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో న్యాయం చేసేందుకు ఎటువంటి ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. 1951 నుంచి ప్రతి పదేళ్లకొకసారి జనగణన జరిగింది, 1951, 1961,1971, 1981,1991,2011లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలో ఆరుసార్లు అవకాశం లభించినా ఏమీ చేయని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రెండో అవకాశంగా బీజేపీ కులగణనకు ముందుకు రావడం కాంగ్రెస్ సహించడంలేదని, ఒకే కుటుంబపు నేతృత్వంలో అధికారంలో ఉంటే ఇలాగే జరుగుతుందని తెలిపిన ఆయన బీజేపీచే అన్నివర్గాల ప్రశంసకు పాత్రుడైన నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ తట్టుకోలేక పోతుందన్నారు. కులగణన నెపంతో వెనకబడినవర్గాలను రెచ్చగొట్టి రాజకీయ లాభం పొందేందుకు కాంగ్రెస్ నాయకులు విఫల ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాని మోదీ దీనిని కులగణన జరిపే నిర్ణయం కాంగ్రెస్ పార్టీ కూకటివేళ్లతో పెకలించేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. ఈ సందర్భంలో ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, బీజేపీ నాయకులు కె.ఎ.రామలింగప్ప, కార్పొరేటర్ మోత్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం 35 వేలుగా నిర్ణయించాలి

**- ఎపిలో కనీస వేతనాలు నిర్ణయించే బోర్డును ఏర్పాటు చేయాలి**

**- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్**



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటియుసి నాయకులు

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో**

కార్మికుల వేతనాల సమస్యలపై ఎఐటియుసి దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనంతపురము సంఘమేష్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. పోయిన నెలలో గోవాలో జరిగిన ఎఐటియుసి జాతీయ వర్కింగ్ కమిటీలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల పరిస్థితులపై విశ్లేషణ చేసి కనీసవేతనం 35వేలుఉండాలని తీర్మానం చేశామన్నారు. అందులో భాగంగా మన దేశంలో ఒక కుటుంబం బతకాలంటే కనీసం 35 వేలు వేతనం ఉండాలన్నారు. ఎపిలో గత పది సంవత్సరాల నుండి వేతనాలు నిర్ణయించే బోర్డు లేకపోవడం వలన కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు దుర్గాప్రసాద్, కృష్ణానాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ, నాగేంద్రబాబు,తిరుమలయ్య, మెడికల్‌కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లమ్మ, వెంకటేష్, శోభా, భార్గవి, స్కూల్ స్వీపర్స్ వాచ్మెన్ల అధ్యక్ష, కార్యదర్శులు రఫీ, అసేన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ అకాడమీలకు ఎంపికైన సనప విద్యార్థులు

**ఆత్మకూరు మే 5 ప్రభాతవార్త**



జాతీయ హాకీ అకాడమీలకు ఎంపికైనా సనప విద్యార్థులు

మండల పరిధిలోని సనప హైస్కూల్ విద్యార్థులు దేశంలోని వివిధ జాతీయ హాకీ అకాడమీలకు ముగ్గురు హాకీ క్రీడాకారులు ఎంపికయ్యారని హైస్కూల్ పి,డి నాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా పి,డి మాట్లాడుతూ భోపాల్ గల జాతీయ స్థాయి అకాడమీకి లక్ష్మి, హైదరాబాదు ఆకాడమీకి స్వీటి, చెన్నైలోని ఎస్ఆర్ఎం అకాడమీకి మంజూష ఎంపికైనట్లు పి,డి గట్టు నాగరాజు తెలియజేశారు. జాతీయ అకాడమీకి ఎంపికైనా విద్యార్థులు మున్ముందు అంతర్జాతీయ హాకీ పోటీలకు పాల్గొనే భారత జట్టుకు ఎంపికయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. జాతీయ అకాడమీలకు ఎంపికైన విద్యార్థులకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## డిమాండ్ల సాధనకై 20న అంగన్‌వాడీ కార్యకర్తల ప్రతిఘటన




పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం నాయకులు ఉమాదేవి, సీఐటీయూ జిల్లాధ్యక్షుడు జె.సత్యబాబులు

**బళ్లారి, మే05, ప్రభాతవార్త;**

తమ న్యాయయుత డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ఈనెల 20వ తేదీన ప్రతిఘటన పోరాటాన్ని చేపడుతున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం జిల్లాధ్యక్షురాలు ఉమాదేవి, సీఐటీయూ జిల్లాధ్యక్షుడు జె.సత్యబాబు తెలిపారు. స్థానిక పత్రికాభవన్‌లో సోమవారంనాడు ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో వారు మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో, తాలూకా కేంద్రాల్లో కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ ప్రతిఘటన జరుపుతారన్నారు. సుమారు 50 సంవత్సరాల నుంచి ఐసీడీఎస్ పరిధిలో అంగన్‌వాడీ నౌకర్లు పని చేస్తున్నారు, సామాజిక న్యాయం కింద ఐసీడీఎస్ ప్రాజెక్టు యోజనను రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు కార్మిక చట్టం కింద అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు చొప్పున చెల్లించాలని, అలాగే పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు రూ.10 వేలు పింఛన్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్పొరేట్ పెట్టుబడిదారులకు రూ.15.32 లక్షల కోట్ల రుణాలు మాఫీ, రూ.1.97 లక్ష కోట్లు సబ్సిడీలను ఉదారంగా ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశ భవిష్యత్‌ను రూపొందించడంలో మానవ వనరుల అభివృద్ధికి శ్రమిస్తున్న ఐసీడీఎస్ యోజన పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బు లేదంటున్నారని ఆరోపించారు. ఇటువంటి ధోరణికి విరుద్ధంగా అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం నౌకర్ల సంఘం ఆధ్వర్యంలో కార్యకర్తలు, సహాయకులు అనేక విధాలుగా పోరాటాన్ని జరుపుతున్నా ఈ ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ 1వతేదీనుంచి 1972 గ్రాట్యుటీ చెల్లింపు చట్టాన్ని అన్వయించి 287మంది కార్యకర్తలకు, 1204హెల్పర్లకు చెల్లించడం తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ చట్టాన్ని 2011 నుంచి రిటైర్డ్ అయిన 10,311 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 11,980 మంది హెల్పర్లకు అన్వయించేలా చూడాలని డిమాండ్ చేశారు. గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ నౌకర్లను శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో సంఘం పదాధికారులు మల్లమ్మ, ఈరమ్మ, నీలావతి, రాణిఎలిజబెత్, తిప్పమ్మ, రాజాబెన్ని తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్రబాబుకు ఘన నివాళులర్పించిన యుటిఎఫ్ నాయకులు



నివాళులు అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త**

నాగేంద్ర బాబు అనారోగ్యంతో మృతి చెందడం వలన యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ.. ఆయన తక్కువ మాట్లాడుతూ, ఎక్కువ పని చేసే వారిని ఆయనకు సామాజిక స్పృహ ఎక్కువ అని, సమాజ మార్పు కోసం ఎక్కువగా పని చేశారని, ఆయన పాడిన పాటలు ఆ చల్లని సముద్ర గర్భం పాటను ఎక్కువ మందిని ప్రభావితం చేసిందని, సత్య హరిచంద్ర నాటకంలో బాగా నటించేవారని నిక్కచ్చిగా నికార్సుగా నిలబడడం ఆయన సొంతమని కొనియాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. యుటిఎఫ్ జిల్లాలో అనేక ఒడిదుడుకులు ఏర్పడినప్పుడు సంఘానికి అండగా నిలబడి సంఘాన్ని బలోపేతం చేయడంలో చాలా కష్టపడి పని చేశారని సంఘం కోసం తన జీవితాన్ని ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా సంఘ అభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి అనిల్, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య సహాధ్యక్షురాలు సరళ, కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, జిల్లా కార్యదర్శి ప్రమీళ అర్జున్ అబ్దుల్ వహాబ్ శేఖర్ సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, రాష్ట్ర కౌన్సిలర్లు ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు నాగేంద్ర, మహమ్మద్, జిలాన్ కోటేశ్వరప్ప, ఐద్వా నాయకురాలు సావిత్రి, ఉపాధ్యాయ సంఘ పూర్వ నాయకులు ఈశ్వరయ్య, సాయినాథ్ ప్రభాకర్, రామన్న, ఓబుల్ పతి, డివైఎఫ్ఐ నాయకులు బాలకృష్ణ, రమణారెడ్డి, పార్థసారథి, భాస్కర్, కులశేఖర్ రెడ్డి, రవీంద్ర వెంకటరత్నం, బండారు, శంకర్ రాయుడు, హరి, నారాయణ, జెవివి రామిరెడ్డి, తిరుపాల్ భాస్కర్, సిఐటియు నాయకులు రామిరెడ్డి, నాగేంద్ర, బాల రంగయ్య, శివానంద కొండప్ప, ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, వేణుగోపాల్ రెడ్డి, ప్రజ్ఞ, సురేష్, బయన్న, ఆదిశేషు, శ్రీనివాసులు, రాజేంద్ర, రామాంజనేయులు, చిట్టప్ప, రామిరెడ్డి రామాంజనమ్మ, కళాకారులు లక్ష్మినారాయణ, నాగేంద్ర, శ్రీనివాసులు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన బిల్లు ఆమోదానికి పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలి

**- రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్**



రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త**

భారతదేశ సామాజిక రాజకీయ దృశ్యాన్ని పునర్నిర్వచించేందుకు రాబోయే జాతీయ జనాభా గణనలో కుల ఆధారిత గణనను చేర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం బడుగు బలహీన వర్గాలకు సంతోషదాయకం అని ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.హెచ్. రామచంద్ర తెలిపారు. భారతదేశంలో కులం అత్యంత ప్రభావవంతమైన సామాజిక నిర్మాణాలలో ఒకటిగా ఉంది. కానీ కుల జనాభాపై సమగ్ర డేటా దాదాపు ఒక శతాబ్దంగా లేదు అని వాపోయారు. జనాభా గణన 1951 నుంచి షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలపై డేటాను సేకరిస్తూనే ఉన్నప్పటికీ, ఇతర వెనుకబడిన తరగతులు, ఇతర కుల సమూహాలపై సమాచారం అధికారికంగా నమోదు చేయబడలేదు. ఇలాంటి డేటా లేకపోవడం వలన ప్రభావవంతమైన విధాన రూపకల్పన, వనరులు, రిజర్వేషన్ల సమాన పంపిణీకి ఆటంకం కలిగించిందని సామాజిక శాస్త్రవేత్తలు మేధావులు ప్రభుత్వానికి తెలియజేస్తున్నారని విలేఖరుల సమావేశంలో తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదలుకొని ఇప్పటివరకు దేశమంతా సమగ్ర కుల గణన చేపట్టాలని ఎన్నో సార్లు పార్లమెంటులో మాట్లాడారని సేవాదళ్ ప్రతినిధి బాయినేని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. సమగ్ర కులగణన కోసం ప్రత్యేక పార్లెమెంట్ సమావేశాలు నిర్వహించాలని వక్తలు పిలుపునిచ్చారు.

